www.hamsakalam.com PRGI: TGTEL/26/A3129

సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA

చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి

EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:40 FRIDAY ,JUNE 19, 2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 40 శుక్రవారం 19 జూన్ 2026 పేజీలు :8 వెల: 4/-



## కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి ఉత్తమ్



హంస కలం వార్త జూన్ 18

వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2లో

# ప్రభుత్వ భూములు కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు..

హంస కలం వార్త జూన్ 18

ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాల తో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రా ను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజ మెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జా దారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఫైర్ అయ్యారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మిగతా2లో





## జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్.. ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త

హంస కలం వార్త జూన్ 18

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. - మిగతా2లో

## ఈ-కేబినెట్ విధానానికి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం
- ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం
- ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు



2

## దొర గారి మెప్పు కోసమే కొప్పుల, ఆర్ ఎస్ పీ ఆరాటం.



2

- దోచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు
- కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి వాట ఎంతో చెప్పాలి
- రాష్టసంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## న్యాయమూర్తుల నియామకాలు.. తెర పైకి మళ్లీ స్థానికత అంశం




హంస కలం వార్త జూన్ 18

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో స్థానిక న్యాయ వాదులకే ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ నిరసన చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు ధర్నా - మిగతా2లో

## నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్




హంస కలం వార్త జూన్ 18

నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్‌కు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. పరీక్ష రోజైన జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులు తమ హాల్ టికెట్ చూపించి ఈ - మిగతా2లో

## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర.. 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు



హంస కలం వార్త జూన్ 18

తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే...

## నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు



హంస కలం వార్త జూన్ 18

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌ల పై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ - మిగతా6లో

## ఆధ్యాత్మిక, మహిమాన్విత, అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం



హంస కలం వార్త జూన్ 18

కరీంనగర్ జిల్లాలో అత్యంత ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతు, కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవం, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కొలువుదీరి భక్తుల పాలిట - మిగతా2లో

# ప్రభుత్వ భూములు కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరిత నిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు.

**నన్ను ఓడించాలని కొందరు కుట్రలు పన్నారు..**

ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే చీ+ులో కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వంటి నగరాల్లోని పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఉచిత ప్రయాణానికి ఆదేశాలు జారీ చేశారని మంత్రి వివరించారు. ఇటీవల నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రీ-ఎగ్జామ్‌ను నిర్వహిస్తోంది. ఈ తరుణంలో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో నీట్ అభ్యర్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. పంజాబ్, ఢిల్లీ, హర్యానా, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాలు కూడా విద్యార్థుల కోసం ఇలాంటి ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు తగ్గడమే కాకుండా, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునే వీలు కలుగుతుంది.

# దొర గారి మెప్పు కోసమే కొప్పుల, ఆర్ ఎస్ పీ ఆరాటం.

-మొదటిపేజీ తరువాయి

హరీష్ రావు దొర గారి మెప్పు పొందడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో దొరలు అవమానించి నప్పుడు కొప్పుల ఈశ్వర్ కు సాటి దళితుడిగా అండగా నిలిచానని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు అని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో జీవన్ రెడ్డికి వచ్చిన వడ్ల కమీషన్ ఎంతో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఏడాది క్రితం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా తాను బాధ్యతలు తీసుకున్నానని మంత్రి అడ్లూరి అన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పని చేశారని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాల కార్యదర్శిగా పని చేశారని ఏడాది కాలంగా ఎందుకు ఆయా శాఖలపై మాట్లాడలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సంక్షేమ శాఖలో రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని హరీష్ రావు ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని మంత్రి అడ్లూరి అన్నారు. సంక్షేమ శాఖకు సంబంధించి విద్యార్థులకు కావాల్సిన వస్తువుల కొనుగోలుకు రూ. 683 కోట్లతో టెండర్లు పిలిచామని, రూ. 500 కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ల ఖరారు చేశామని మంత్రి అడ్లూరి తెలిపారు. మొత్తం రూ. 1183 కోట్లకు టెండర్లు పిలిస్తే మాజీ మంత్రి హరీష్ రావు రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పానని మంత్రి అడ్లూరి అన్నారు. తాను జవాబు చెప్పితే దొరగారి మెప్పు కోసం కొప్పుల ఈశ్వర్ ఖాబ్దార్ అని మాట్లాడుతున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ కు అవమానం జరిగితే తాను సాటి దళితుడిగా ఆరోజు ప్రతిపక్షంలో ఉండి అండగా నిలిచానని మంత్రి అడ్లూరి అన్నారు. 2018 ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ఏలా గెలిచాడో తెలంగాణ ప్రజలందరికి తెలుసని అన్నారు. కొప్పుల మంత్రిగా ఉన్న సమయంలో ఈవీఎంలు భద్రపరిచిన స్టాంగ్ రూం తాళం పోతే ఎక్కడ పోయిందని అడిగితే మంత్రి ఉన్న కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొప్పులపై తాను 2009లో పోటీ చేస్తే కేవలం1165ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2014లో 16వేల మోజార్టీతో ఓడిపోయానని, తెలంగాణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పోటీ చేసిన సమయంలో రాష్ట్రంలో ఎవ్వరికి డిపాజిట్ రాలేదని తనకు మాత్రమే డిపాజిట్ వచ్చిందని మంత్రి అడ్లూరి గుర్తు చేశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మపురికి డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్, ఆర్టీసీ బస్సు డిపో ఏమీ తీసుకురాకపోవడంతోనే 2023 ఎన్నికల్లో ఈశ్వర్ కు ప్రజలు బుద్ధి చెప్పారని మంత్రి అడ్లూరి అన్నారు. 2024 పార్లమెంట్ఎన్నికల్లో సైతం ధర్మపురి నియోజకవర్గ ఓటర్లు కొప్పులకు ఓట్లే వేయలేదని మంత్రి అడ్లూరి తెలిపారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గతంలో సంక్షేమ శాఖ మంత్రిగాఉన్న కొప్పుల, గురుకుల కార్యదర్శిగా ఉన్న ప్రవీణ్ కుమార్ కలిసి దోచుకున్నారు కనుక ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.జీవన్ రెడ్డి వాటాఎంతో చెప్పాలి..కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వడ్ల కొనుగోలులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారని, జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సీజన్లలో వడ్లు కొనుగోలు చేసిందని, మరి అప్పుడు జీవన్ రెడ్డికి ఎంత కమీషన్ వచ్చిందో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

# రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర.. 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించక పోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు. మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

## ఆధ్యాత్మిక, మహిమాన్విత, అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ జిల్లాలో అత్యంత ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతు, కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవం, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కొలువుదీరి భక్తుల పాలిట కొంగుబంగారంగా మారిన దివ్య పుణ్యక్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయ" షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైంది. నేడు జరగనున్న వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అత్యంత వైభవంగా వేడుకలను, ప్రత్యేక పూజా కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. వార్షికోత్సవ వేడుకలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవం రోజైన నేడు ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక విశేష పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించనున్నారు.

## నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం బీఆర్ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు. తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు. "నేనేం తప్పు చేయలేదు.. ఏదో ఒకరోజు బెయిల్‌పై కచ్చితంగా బయటకు వస్తాను, అంతవరకు పార్టీని వేరే పార్టీకి త్యాగం చేయవద్దని వారితో చెప్పాను. పార్టీ మనుగడ కోసం జైల్లో నా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డాను" అని కవిత వివరించారు. ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు.

## కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి ఉత్తమ్

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్.. ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

టీజీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మీ పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఈ-కేబినెట్ విధానానికి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశాలను డిజిటల్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ విధానం అమలు కోసం రూ.2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలులో ఉన్న క్యాబినెట్ డిజిటల్ విధానాన్ని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేయనున్నారు.

**ప్రధాన అంశాలు:**

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సర్వీసెస్ ఇన్‌కార్పొరేటెడ్ తో చర్చలు జరిపి సాఫ్ట్‌వేర్‌ను అనుకూలీకరిస్తున్నారు. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీడీటీఎస్)ను నోడల్ ఏజెన్సీగా నియమించారు.ప్రాజెక్టు మొదటి విడతగా రూ.20లక్షల నిధులు విడుదల చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ట్యాబ్‌లు,కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు,ఫైల్స్ పరిశీలించవచ్చు క్యాబినెట్ నోట్స్, ప్రతిపాదనలు, నిర్ణయాలు పూర్తిగా డిజిటల్ రూపంలో ఉంటాయి. ఈ విధానం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకత, సౌలభ్యాన్ని పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డేటా లీకేజీ, హ్యాకింగ్ నివారణకు ప్రత్యేక లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్లు, బలమైన సెక్యూరిటీ వ్యవస్థలను అమలు చేయనున్నారు.

## న్యాయమూర్తుల నియామకాలు.. తెర పైకి మళ్లీ స్థానికత అంశం

-మొదటిపేజీ తరువాయి

న్యాయమూర్తుల పోస్టుల కోసం స్థానికేతరుల పేర్లను పరిశీలించడాన్ని నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. గత నెల 15న జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు న్యాయవాదులు వెల్లడించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, భవిష్యత్తులో చేపట్టే న్యాయమూర్తుల నియామకాలకు కేవలం తెలంగాణకు చెందిన వారి పేర్లనే సిఫార్సు చేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు కొలీజియంలను కోరారు. ఈ అంశంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి, గవర్నర్ వంటి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారికి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. న్యాయమూర్తుల నియామకం కోసం పరిశీలిస్తున్న జాబితాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన న్యాయవాదుల పేర్లు ఉన్నాయనే సమాచారంతో ఈ నిరసన వెల్లువెత్తింది.


# సంపాదకీయం


## ఏది ప్రతిపక్షం? ఏది అధికారపక్షం? అంతా మిథ్య!

'విపక్షాలకు ఒకే మాట, ఒకే బాట ఏదీ?' అన్న వ్యాసం (జూన్ 10) చూశాక, దానిలో వ్యాసకర్త ఎ.కృష్ణారావు ప్రస్తావించిన రెండు విషయాల గురించి రాయాలనిపించింది: 1) తన పాలన మీద విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ, ప్రధాని మోదీ 'రాజకీయ మహాబలుడు'గా సుస్థిరం కావడం గురించి. 2) తమ మధ్య వైరుధ్యాలను తొలగించుకోలేని ప్రతిపక్షాల బలహీనత గురించి. వ్యాసకర్త ఎత్తి చూపిన ఈ రెండు విషయాలూ కళ్లముందున్న వాస్తవాలే! ఇదే వాస్తవాన్ని, రాజ్‌దీప్ సర్దేశాయ్ వ్యాసం కూడా ఎత్తి చూపింది. (జూన్ 13). అయితే, అవి అలా ఉండడానికి కారణాలను వివరించే ప్రయత్నమే ఈ వ్యాసం. ఆ కారణాలను తెలుసుకోవడానికి, రెండు ప్రశ్నలకు జవాబులు వెతకాలి: 1) పెట్టుబడిదారీ సమాజంలో ఒక దేశ ప్రధాని రాజకీయంగా మహాబలుడుగా స్థిరపడడానికి కారణాలేమిటి? 2) వర్గాలుగా చీలిన సమాజంలో రాజకీయ పార్టీలనేవి ఏ వర్గాల ప్రయోజనాల కోసం పనిచేస్తాయి? ఈ రెండు ప్రశ్నలకూ సంతృప్తికరమైన జవాబులు ఇవ్వాలంటే, దేశంలో ఉన్న ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను వివరించాల్సి ఉంటుంది. అదంతా యూనివర్సిటీ పరిశోధనల్లోనే సాధ్యం, పత్రికా వ్యాసాల్లో కాదు. అందుకే, ఈ రెండు ప్రశ్నలకూ ఇక్కడ క్లుప్తంగా మాత్రమే జవాబులు చెప్పుకోగలం. మొదటి ప్రశ్నకు జవాబు: ఏ దేశంలోనైనా, అతిపెద్ద పెట్టుబడిదారీ సంస్థల ప్రతినిధుల్లో, ఎక్కువ మందికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోగలిగే అధికార పార్టీ నాయకుడే మహాబలుడుగా నిలుస్తాడు. ఉదాహరణకు, ప్రధాని మోదీ మీద, దేశంలో అతిపెద్ద పెట్టుబడిదారీ కుబేరుల అభిప్రాయం వినండి. ముఖేశ్ అంబానీ: "భారతదేశాన్ని గొప్పదనం వైపు నడిపించడానికి, భగవంతుడు పంపిన అవతార పురుషుడు ప్రధాని మోదీ" (ఎకనామిక్ టైమ్స్, 17--9--2025). గౌతమ్ అదానీ: "మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, భారతదేశ పురోగతి విమానం ఎగరడానికి ముందు వేగంగా ముందుకు కదలడానికి కావలిసిన 'రన్ వే' లాగా ఉండేది. మోదీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్లలో, ఆకాశంలోకి దూసుకెళ్లే విమానం లాగా తయారైంది" (హిందూస్థాన్ టైమ్స్, 19--1--2024). అయితే, ఈ కుబేరులు, గురజాడ మాటల్లో చెప్పాలంటే, కేవలం "వట్టి మాటలతో" సరిపెట్టక "గట్టి మేల్" తలపెట్టారు కూడా. వీరి ఆధీనంలో ఉన్న అనేక కంపెనీల ద్వారా మోదీ నాయకుడిగా ఉన్న బీజేపీకి, ఎన్నికల బాండ్ల రూపంలో అనేక వందల కోట్ల రూపాయల చందాలు ఇచ్చినట్టు ఎన్నికల కమిషన్ ద్వారా బైటకొచ్చిన సమాచారం. ఇలా చందాలిచ్చే కుబేరులకు భాషా భేదాలూ, ప్రాంతీయ భేదాలూ ఉండవు. ఉదాహరణకు, మోదీకి చందాలు ఇచ్చిన అంబానీ, అదానీలు గుజరాతీలు కావొచ్చు. కానీ, ఒక తెలుగు కుబేర కంపెనీ ఇతర పార్టీలకు ఇచ్చినదాని కంటే ఎక్కువ మొత్తంలో బీజేపీకి చందా ఇచ్చింది (హిందూ, 22--3--2024). ఏ రాజకీయ పార్టీ ఎంత గట్టిగా తమ వ్యాపార ప్రయోజనాలను కాపాడే ఆర్థిక విధానాలను అమలు చెయ్యగలదో, దాన్నిబట్టి, ఆ పార్టీలకు చందాలిస్తారు. ఆ ప్రయోజనాలను బాగా కాపాడగలిగే పార్టీల నాయకులే 'మహా బలులు' అవుతారు. "అందరితో కలిసి, అందరి అభివృద్ధి కోరి, అందరి నమ్మకాన్ని చూరగొనడమే నా మహత్తర ఆశయం" అనే నాయకుడి మాటల్ని, వర్గ చైతన్యం లేని ఓటర్లలో ఎక్కువ మంది నమ్మినప్పుడు, ఆ నాయకుడు, 'అవతార పురుషుడు'గానూ, 'మహాబలుడు'గానూ స్థిరపడతాడు. రెండో విషయం: ప్రతిపక్ష పార్టీలు ఒకే మాటమీద, ఒకే బాటలో ఎందుకు లేవంటే, ఈ పార్టీలన్నీ, ఆస్తి కోసం అన్నదమ్ములు పోట్లాడుకున్నట్టు, అధికారం కోసం, దానిలో వాటాల కోసం పోట్లాడుకుంటాయి. వేరువేరు పెట్టుబడిదారులు, తాము పెట్టిన పెట్టుబడులకు, అప్పటికి ఉన్న సగటు శాతం లాభాలు వచ్చినంత కాలమూ, మంచి అన్నదమ్ములలాగే మెలుగుతారు. కానీ, ఆ సగటు లాభాలు తగ్గి, కొందరికి బాగా ఎక్కువా, కొందరికి బాగా తక్కువా వచ్చినప్పుడు, 'శత్రు సోదరుల' వలే పోట్లాడుకుంటారు! పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాలు కాపాడే రాజకీయ పార్టీలు కూడా, అధికారం కోసం అలాగే ప్రవర్తిస్తాయి. ఎందుకంటే, ప్రతిపక్ష పార్టీలకూ, అధికారంలో ఉన్న పార్టీలకూ, మూల స్వభావంలో తేడాలేమీ లేవు. అన్ని పార్టీలూ, పెట్టుబడిదారీ కంపెనీల నుంచి చందాలు పుచ్చుకునేవే! వాళ్ల ప్రయోజనాల్ని కాపాడేవే! ఉదాహరణకు, అన్ని పార్టీలూ, శ్రామిక జనాలకు నష్టం కలిగించే ప్రైవేటీకరణను, సరళీకరణను మనస్ఫూర్తిగా అమలు చేసేవే! రకరకాల నిర్బంధ చట్టాల్ని అమలు చెయ్యడమూ; అవకాశం ఉంటే, ఉన్న చట్టాలకు మరింత పదును పెట్టడమూ; లేదా, కొత్త వాటిని ప్రవేశపెట్టడమూ చేస్తాయి! ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా నిరుద్యోగ సమస్య అలానే కొనసాగుతుంది. ఏ పార్టీ అయినా విద్యా, వైద్యం, నివాసం అనే కనీస అవసరాలు తీర్చకుండా, 'సంక్షేమ పథకాల' పేరుతో ప్రజల్ని భ్రమల్లో ఉంచేదే! ప్రతి పార్టీ జనాల్ని కులాల వారీగా, మతాల వారీగా, ప్రాంతాల వారీగా చీల్చి ఓట్లు దండుకునేదే! కాకపోతే ఈ పనులన్నీ అన్ని పార్టీలూ, అన్ని సమయాల్లోనూ, అన్ని ప్రాంతాలలోనూ ఒకే మోతాదులో చెయ్యవు. సింగంపల్లి అశోక్ కుమార్ అనే కవి చెప్పినట్టు: "ఎన్నికల బరిలో పులీ, తోడేలూ, డేగా, రాబందూ.../ మనకున్న చాయిస్ ఎవరికాహారం కావడమో తేల్చుకోవడం!" దీన్నిబట్టి, అర్థం అయ్యేదేమిటంటే, అధికార పక్షమూ, ప్రతిపక్షమూ అనే తేడా ఒక మిథ్య! ఈ విషయం పార్టీ ఫిరాయింపుల్ని చూస్తే బాగా అర్థం అవుతుంది.ఏపార్టీలు ఫిరాయింపుల విషయంలో, అన్ని పార్టీలదీ ఒకటే మాట! ఒకటే బాట! డబ్బులూ, పదవులూ, కాంట్రాక్టులూ--వంటి అవకాశాలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడికి గెంతులు. దాదాపు 50 ఏళ్ల కిందట ఈ ఫిరాయింపులు మొదలైనా, మోదీ ప్రధాని అయిన 2014 నుంచీ ఇప్పటి వరకూ, ఈ 12 ఏళ్లలో, ఫిరాయింపులూ, పార్టీల చీలికలూ చాలా మామూలయ్యాయి. ఎన్నికల సంఘం నుంచి రాబట్టిన సమాచారం ప్రకారం, 2014--2024 మధ్య కాలంలో, 14 రాజకీయ పార్టీల మధ్య, మొత్తం 1671 ఫిరాయింపులు జరిగాయి. వాటిల్లో, ఇతర పార్టీల నుంచి ఒక్క బీజేపీలోకి ఫిరాయించినవాళ్లు 426 మంది. బీజేపీ నుంచి ఇతర పార్టీలలోకి వెళ్లినవాళ్లు 144 మంది మాత్రమే. కాంగ్రెస్ పార్టీని వీడినవాళ్లు 399 మంది అయితే, ఇతర పార్టీల నుంచి ఇటు దూకినవాళ్లు 176 మంది మాత్రమే. అప్పటిదాకా, ఒకరిని ఒకరు పరమ అసహ్యంగా తిట్టుకున్న నాయకులు, నిర్లజ్జగా, ఫిరాయింపులకు పాల్పడతారు. ("ఇక్కడ ఫిరాయించి అక్కడికి పోయినోడు ఎంతో/ అక్కడ ఫిరాయించి ఇక్కడికి వచ్చినోడూ అంతే!") ఇవన్నీ నాయకుల స్థాయి వాళ్ల లెక్కలు. వందలాదిగా ఉండే, వాళ్ల అనుచరులూ, ఇతర కార్యకర్తలూ సరేసరి! అందుకే అనేది: అధికార పక్షం--ప్రతి పక్షం అనే తేడా ఒక మిథ్య! మరి, ప్రజలకు మరో మార్గం లేదా? ఉంది. కానీ, అది వేరే చర్చ.

# విపక్ష రాజకీయాల్లో మౌలిక మార్పు ఎలా?






పది రోజుల క్రితం జరిగిన ప్రతిపక్ష ఇండియా కూటమి సమావేశం మన కాలపు ఒక రాజకీయ ఆవశ్యకతను గుర్తుచేసింది. తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలో ప్రతిపక్షాలు సరికొత్తగా పునఃప్రారంభమవడమే వాటి ప్రస్తుత కర్తవ్యమవాలి. దూరదృష్టి, దీక్షా దక్షతలతో కూడిన ప్రతిపక్షాల క్రియాశీలతను అవి చూపాలి. అవును, ప్రతిపక్షాల ఐక్యత మనకు అవసరం, అత్యవసరం కూడా. అంతే కాకుండా ఒక శక్తిమంతమైన సమైక్య ప్రతిపక్షం పునరుద్ధరణ ఇప్పుడు మనకు అవసరం. సందేహం లేదు, నేడు మనకు సరికొత్త, సమైక్య ప్రతిపక్షం ఆవశ్యకత మును పెన్నడూ లేని విధంగా ఉన్నది. అది అవశ్యం. ఎందుకని? రాజ్యాంగబద్ధమైన మార్గాల ద్వారానే నిరంకుశత్వం ప్రబలుతున్న సందర్భంలో మన మున్నాం. రాజ్యాంగ సంస్థల మధ్య ఉండాల్సిన సమతౌల్యత క్రమంగా క్షీణిస్తోంది. ఫలితంగా ప్రజాస్వామిక పాలన బలహీనపడుతోంది. అధికారాలు కేంద్రీకృతమ వుతున్నాయి. ఈ పరిస్థితుల పట్ల ప్రజా వ్యతిరేకత కూడా ప్రబలుతోంది. సంకుచిత మెజారిటేరియన్ శక్తుల ప్రాబల్యం నుంచి మన గణతంత్ర రాజ్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరమున్నది. ఈ సవాల్ నెదుర్కొనేందుకు ప్రతిపక్ష ఇండియా కూటమి ఏ మేరకు సంసిద్ధంగా ఉన్నదీ ఇప్పుడే చెప్పలేం. మన ప్రజాస్వామ్యం మనుగడ ఒక విషమ పరిస్థితిలో ఉన్నది. దీన్ని అధిగమించేందుకు ప్రతిపక్షాలు సంప్రదాయ రాజకీయ పద్ధతులకు భిన్నమైన మార్గాలను అనుసరించడం ముఖ్యం. అందుకు నిజమైన రాజనీతిజ్ఞత అవసరం. అంతకంటే ముఖ్యంగా నైతిక నిబద్ధత చూపాలి. ప్రతిపక్ష రాజకీయాలలో ఒక మౌలిక మార్పు రావాలి. ఇదెలా సాధ్యమవుతుంది? ఎన్నికలలో గెలుపు సాధించడమే ధ్యేయంగా ఉండకూడదు. ప్రభుత్వ అధికారాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ఉన్న రాజకీయాల నుంచి గణతంత్రాన్ని కాపాడుకునే రాజకీయాల దిశగా ఆ మార్పు ఉండాలి. ఇందుకు ప్రతిపక్షాల దృక్పథం మారాలి. ప్రతిపక్షం విధులను పునర్ నిర్వచించాలి. ప్రతిపక్షాల ఐక్యతకు ప్రయత్నించాలి. ప్రతిపక్ష రాజకీయాలు చేయడమంటే ఏమిటో కొత్త ఆలోచనలతో నిర్ణయించుకోవాలి. తమ రాజకీయ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేసుకోవాలి. ఈ కార్యాచరణపరమైన మార్పు తప్పనిసరి. ఆ దిశగా మొదటి అడుగు పలు ప్రధాన ప్రతిపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమిని పునరుజ్జీవింపచేయడమే. తద్వారా మాత్రమే ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులను సవాల్ చేయడం సాధ్యమవుతుంది. ప్రస్తుత నాయకులతోనే అది జరగాలి. ఈ నాయకుడి లేదా ఆ నాయకుడి యోగ్యతలు, అయోగ్యతల విషయమై చర్చలు వ్యర్థం. ప్రత్యామ్నాయ వ్యవస్థీకృత రాజకీయాలను అభివృద్ధిపరచడమే లక్ష్యంగా ఉండాలి. 2024 సార్వత్రక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని గట్టిగా సవాల్ చేసేందుకు ప్రతిపక్షాలు వేసిన ముందడుగే 'ఇండియా' కూటమి ఏర్పాటు. గత లోక్‌సభ ఎన్నికలలో బీజేపీకి కనీస మెజారిటీ సైతం లభించకుండా చేయడంలో ఇండియా కూటమి సఫలమయింది. అయితే తదాది దాని ప్రస్థానం నిరాశాజనకంగా సాగుతూ వస్తోంది. గత సార్వత్రక ఎన్నికల అనంతరం వివిధ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ మంచి విజయాలు సాధించి దేశ రాజకీయాలలో తన స్థానాన్ని మరింతగా బలోపేతం చేసుకున్నది. ఆ సార్వత్రక విజయం అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలోని దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి పలు ప్రతిపక్షాలకు తీరని నష్టం వాటిల్లేలా చేసింది. ఈ పరిణామంతో ప్రతిపక్షాలలో నైతిక స్థైర్యం దిగజారిపోయింది. విపక్షాల స్వీయ తప్పిదాలు కూడా వాటి ప్రస్తుత దుస్థితికి కారణమయ్యాయన్నది ఎవరూ కొట్టివేయలేని సత్యం. నిజానికి ఇండియా కూటమి సమావేశం ఎప్పుడోనే జరిగి ఉండవల్సింది. జూన్ 8 నాటి సమావేశం భాగస్వామ్య పక్షాలు తమ మధ్య అంతర్గత విభేదాలను తొలగించుకునేందుకు తోడ్పడింది. తరచూ సమావేశమవ్వాలని, పార్లమెంటులో సమన్వయ సహకారంతో పనిచేయాలని 'ఇండియా' భాగస్వాములు నిర్ణయించుకోవడం ముదావహం. అయితే ఆ సమావేశం అనంతరం ప్రకటించిన కార్యాచరణ పథకం ప్రభుత్వాన్ని సమర్థంగా సవాల్ చేసేందుకు సహాయ పడుతుందా? నియోజకవర్గాల పునర్వ్యవ స్థీకరణకు సం బంధించిన డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవడంలో సాధించిన విజయం స్ఫూర్తితో రాజ్యాంగ సంస్థల కూల్చివేతకు జరుగుతోన్న ప్రయత్నాలను నిరోధించేందుకు విపక్షాలు ఒక సమైక్య వ్యూహాన్ని రూపొందించుకోవాలి. ఇందుకు ఇండియా కూటమికి వెలుపల ఉన్న ప్రతిపక్షాలతో ప్రయోజనకరంగా పొత్తు పెట్టుకోవల్సిన అవసరమున్నది. ప్రజల విశ్వసనీయతను పొందేందుకు ఇది తోడ్పడుతుంది. రాజకీయ పక్షాల విషయాన్ని అలా ఉంచితే ఇప్పుడు దేశవ్యాప్తంగా అనేక సమస్యలపై ప్రజా నిరసనలు, ప్రజా పోరాటాలు ప్రజ్వరిల్లుతున్నాయి. బీజేపీ--ఆరెస్సెస్‌లను మొదటి నుంచీ సైద్ధాంతికంగా వ్యతిరేకిస్తున్న ప్రజా సంఘాలు ఆ ఆందోళనలలో కొన్నిటికి నాయకత్వం వహిస్తున్నాయి. వామపక్షాలకు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఇంకా పౌర, మానవ హక్కుల సంఘాలు మొదలైనవి ప్రజా చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయి. వివిధ సామాజిక సముదాయాల ప్రత్యేక సమస్యలపై పోరాడుతున్న ప్రజా సంఘాల పోరాటాలు తప్పనిసరిగా భావజాలపరమైనవి కాకపోవచ్చు కానీ ఆదివాసీలు, ఓబీసీలు, దళితులు, సంచార జాతులు, మైనారిటీలలో ప్రజాస్వామిక చైతన్యానికి అవి తోడ్పడుతున్నాయి. ప్రశ్న పత్రాల లీకేజీ, అభివృద్ధి ప్రాజెక్టుల నెపంతో ప్రభుత్వాలు చేస్తున్న భూసేకరణ, పాలనా వ్యవస్థల్లో అవినీతి తదితర సమస్యలకు వ్యతిరేకంగా రగులుతున్న నిరసనలు, సాగుతున్న పోరాటాలు ఒక స్పష్టమైన సైద్ధాంతిక స్ఫూర్తితో బీజేపీ పాలనను వ్యతిరేకిస్తున్నవి కావు. ఈ వాస్తవాలు, 'కాక్రోచ్ జనతా పార్టీ' పట్ల ప్రతిపక్షం దృక్పథం ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నాయి. సమాజంలోని పరిస్థితుల పట్ల యువ భారతీయుల అసంతృప్తిని, ఆగ్రహాన్ని శక్తిమంతంగా, వినూత్నంగా వ్యక్తం చేసిన ఉద్యమమది. అయితే సర్వత్రా స్వార్థపరత్వంతో కరడుగట్టిన వ్యవస్థను ఆ 'బొద్దింకల ఉద్యమం' బద్దలుకొడుతుందని ఆశించడం శుద్ధ పొరపాటే అవుతుంది. ఎందుకంటే అదొక అపరిణత రాజకీయ సంస్థ. ఆవశ్యక మౌలిక మార్పును సాధించే బృహత్ రాజకీయ బాధ్యతా భారాన్ని దానిపై మోపడం సరికాదు. అదే సమయంలో దాన్ని ఏ విధంగాను కొట్టివేయడమూ సమంజసం కాదు. అలాంటి వైఖరి ప్రతిపక్షానికి తనను తాను దెబ్బ తీసుకోవడమే అవుతుంది. చెప్పవచ్చినదేమిటంటే ప్రజలు తమంతట తాము వీధుల్లోకి వస్తున్నారు. ప్రభుత్వం పట్ల తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజాందోళనలను ఒక అవకాశంగా ప్రతిపక్షం తీసుకోవాలి. వాటిని తమ ప్రతిష్ఠకు, మనుగడకు ముప్పుగానో, పోటీగానో ఎంత మాత్రం చూడకూడదు. ఎటువంటి మినహాయింపులు లేకుండా ఆ ప్రజాశక్తితో మమేకమవ్వాలి. ప్రజలు ఉద్యమిస్తున్నారు, పోరాడుతున్నారు. ప్రతిపక్షాన్ని పునరుద్ధరించడమనే చరిత్రాత్మక కర్తవ్యం వారి ఉద్రేకాలు, బాధలు, నిరసనలు అన్నిటినీ ఏకీకృతం చేసి ఒక సమష్టిశక్తిగా రూపొందించాలి. ప్రతిపక్ష రాజకీయాలలో మౌలిక మార్పుకు ప్రయత్నించడం ద్వారానే అది సాధ్యమవుతుంది. ఆ మార్పును సాధించడమెలా? ప్రభుత్వాన్ని విమర్శించడానికే, అదెంత అత్యవసరమూ, న్యాయబద్ధమూ అయినా ప్రతిపక్షం పరిమితం కాకూడదు. ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మించేందుకు ఇండియా కూటమి అజెండా ఏమిటి? ఈ విషయాన్ని దేశ ప్రజలకు స్పష్టంగా వివరించాలి. ఇందుకొక పూర్తి స్థాయి మ్యానిఫెస్టోను విడుదల చేయాలి. అందుకు సమయం పడుతుంది కనుక ఆలోగా కొన్ని ప్రధాన ఆలోచనలు, ప్రతిపాదనలతో ప్రజల ముందుకు వెళ్లాలి. ప్రజలతో సంభాషించడమనేది పత్రికా విలేఖర్లతో భేటీ, పార్లమెంటరీ ప్రసంగాలు, ప్రకటనలకే పరిమితం కాకూడదు. శాంతియుతమైన, అహింసాత్మక పద్ధతుల్లో చేస్తున్న వీధి పోరాటాలను మరింత ప్రభావశీలంగా నిర్వహించడం ద్వారా ప్రజలకు తమ సందేశంతో చేరువ కావాలి. ప్రజలు సులభంగా అర్థం చేసుకోలేని రాజ్యాంగ సంబంధిత వాదనల నుంచి సాంస్కృతికంగా ఉత్తేజపరిచే భావోద్వేగాలతో మిళితమైన పద్ధతులను అనుసరించాలి. ఇందుకు భారత జాతీయోద్యమ మహోన్నత వారసత్వం, మన పురానవ మత సంప్రదాయాలు, మన సమున్నత నాగరికతా విలువల నుంచి ప్రతిపక్షం స్ఫూర్తి పొందవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పాలకులు తమ ప్రయోజనాలను కాపాడు కోవడానికై ఉద్దేశపూర్వకంగా సృష్టించే కథనాలను తార్కిక విమర్శ, హేతుబద్ధమైన వాదనతో ప్రతిపక్షం ఎదుర్కోవాలి. అసాధారణ సమయాల్లో సైతం పాలకుల రాజకీయ ప్రాబల్యాల నెదుర్కొనేందుకు మీమ్స్, కార్టూన్లు, 'బొద్దింకల' తరహా నిరసనలు చాలా ప్రభావవంతంగా ఉపయోగపడతాయి. 'పెరుగుట విరుగుట కొరకే' అన్నది ప్రజల అనుభవంలో ఉన్న చిర సత్యం. సర్వాధికారాలు తమ చేతుల్లో కేంద్రీకృ తమయ్యాయని నిరంకుశ పాలకులు సంతృప్తి చెందిన తరుణంలోనే వారి సర్వాధిపత్యం బద్దలవడం ప్రారంభమవుతుందని చరిత్ర నిరూపించిన సత్యం. వాస్తవానికి నిరంకుశ పాలనా వ్యవస్థలు పెళుసైనవి. వ్యవస్థీకృత ప్రతిపక్షం సవాల్ చేసినప్పుడు అవి కూలి పోతాయి. ఈ సత్యాన్ని భారతీయ ప్రతిపక్షాలు సదా గుర్తుంచుకోవాలి.

# హరిత హారం..భవిష్యత్ ధ్యేయం

-పచ్చదనం కోసం ప్రజల భాగస్వామ్యం..
-మొక్క నాటితేనే భవిష్యత్‌కు భరోసా..
- వన మహోత్సవంలో ఉత్సాహంగా నాట్లు..
-పర్యావరణ పరిరక్షణకు బాధ్యత తీసుకోండి..

హంస కలం వార్త జూన్ 18 మంచిర్యాల జిల్లా ప్రతినిధి లింగంపల్లి మహేష్



పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వాములను చేస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం బెల్లంపల్లిలో ఉత్సాహంగా సాగింది. పచ్చదనం పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు కలిసి మొక్కలు నాటారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బెల్లంపల్లి శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని 4వ వార్డు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి, రమేష్‌బాబు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. వాతావరణ సమతుల్యత, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనానికి మొక్కలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. మానవ మనుగడకు మొక్కలే ఆధాం మని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం:సైబరాబాద్ సీపీ

-సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నేర సమీక్ష సమావేశం
-పెండింగ్ కేసుల పరిష్కారం, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు-చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

( జూన్ - 18- హంస కలంవార్త )



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, కోర్టు వ్యవహారాల పురోగతి మరియు ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేశ్, ఐపీఎస్., అధ్యక్షతన సైబరాబాద్ సీపీ ఆఫీసులోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్ లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిషనరేట్ పరిధిలోని జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీలు, క్రైమ్ విభాగాల అధికారులు హాజరయ్యారు. సమావేశంలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, కోర్టు కేసులు, పీటీ కేసులు, ఈఓడబ్ల్యు కేసులు, యూఐ కేసులు, కిడ్నాప్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో, అత్యాచారం, హత్య కేసులు మరియు ఇప్పటివరకు ఛేదించని గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని సీపీ సమీక్షించారు. తీవ్రమైన నేరాల దర్యాప్తులో వేగం పెంచి, నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు అన్ని వనరులను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణకు సంబంధించిన కేసులను అత్యంత ప్రాధాన్యంతో విచారించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే జీరో ఎఫ్ఐఆర్ కేసుల నమోదు, ఇతర పోలీస్ స్టేషన్ల నుంచి వచ్చిన మరియు బదిలీ చేసిన కేసుల వివరాలను సమీక్షించి, బాధితులకు తక్షణ సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు. యల్-100 కాల్స్‌కు స్పందన, ఫుట్ పెట్రోలింగ్, క్షేత్రస్థాయి పోలీసింగ్, సీడీవోల విధుల నిర్వహణ, నేర నియంత్రణలో కన్విక్షన్ రేటు పెంపు అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. కేసుల దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి, కోర్టుల్లో శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పటిష్టమైన సాక్ష్యాధా రాలు సమర్పించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ (CCTNS) డేటా అప్‌డేషన్, ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ విధానం అమలు, సైబర్ నేరాల దర్యాప్తు, ఆర్థిక నేరాల విచారణ మరియు డిజిటల్ రికార్డుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసుకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో అప్‌డేట్ చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డ్రగ్స్ నిర్మూలన చర్యలు, కార్మిక శిబిరాల (లేబర్ క్యాంప్స్) పరిస్థితులు, పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి ఐటీ కారిడార్, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. సమావేశం ముగింపులో సీపీ డా. ఎం. రమేశ్ మాట్లాడుతూ, "ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ మరియు బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారం, మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి" అని సూచించారు. ఈ సమావేశం లో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యు అండ్ సీఎస్డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఎస్ హెచ్ ఓ లు తదితరలు పాల్గొన్నారు.

## వర్షాకాల సన్నద్ధత, వాటర్ లాగింగ్ పాయింట్లు మరియు ట్రాఫిక్ నిర్వహణపై PSIOజలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం






( జూన్ - 18- హంస కలంవార్త )

తెలంగాణ మెట్రోపాలిటన్ ఏరియా మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (HMDA) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటంY(PSIOC) లో వర్షాకాల సన్నద్ధత, వాటర్ లాగింగ్ పాయింట్లు మరియు ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేశ్, ఐపీఎస్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజన, సైబరాబాద్ పరిధిలోని డీసీపీలు మరియు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో భారత వాతావరణ శాఖ (×వీణ) అంచనాలు మరియు హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని వర్షాకాలంలో ఎదురయ్యే పరిస్థితులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నగర పరిధిలోని మైనర్, మీడియం మరియు మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జయేష్ రంజన్ సూచించారు. వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి రోడ్లపై బ్రేక్‌డౌన్ అయ్యే వాహనాలను వీలైనంత వేగంగా తొలగించి ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట్ల డ్రోన్లను వినియోగించి ట్రాఫిక్ పరిస్థితులను పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రజా రవాణా వినియోగాన్ని మరింత ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు మరియు ఇతర సంస్థలు స్కూల్ బస్సులు ఇతర సామూహిక రవాణా సదుపాయాలను విస్తృతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గడం ద్వారా ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వర్షాకాల అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ, సీఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ పోలీసులు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ పరిధిలో చేపడుతున్న చర్యలను వివరించగా, వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలను మరింత వేగవంతం చేయాలని జయేష్ రంజన్ సూచించారు.

# ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ విడుదల చేయండి

-ఆర్టీసీ సమ్మె లో హామీ ఇచ్చిన ఆర్పీఎఫ్ 2021 11 శాతం ఫిట్మెంట్ జూలై 1 నుండి అమలు
-నాగర్ కర్నూలు ,పెద్దపల్లి బస్ డిపో పనులు వేగవంతం చేయాలి
-మంజూరైన బస్ స్టేషన్ ల శంకుస్థాపన కు ప్రణాళికలు రూపొందించాలి
-ఆత్మహత్య చేసుకున్న శంకర్ కుటుంబానికి ఉద్యోగుల నుండి సేకరించిన డబ్బులతో కోటి రూపాయల చెక్కు , ఇంట్లో ఒకరికి ఉద్యోగం , ఇందిరమ్మ ఇళ్లు కుటుంబానికి అందించాలి
-త్వరలో దక్షిణ భారతదేశ రవాణా శాఖ మంత్రులు , ప్రిన్సిపల్ సెక్రటరీలు , కమిషనర్లు ,ఆర్టీసీ ఎండీ లతో సమావేశం
-30 నెలల ప్రజా పాలనలో ఆర్టీసీ పురోగతిపై సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

( జూన్ - 18- హంస కలంవార్త )హైదరాబాద్:



ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర యిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2023-26 మధ్యకాలంలో ప్రజా పాలన ప్రభుత్వం రూ.1,078 కోట్ల వ్యయంతో 2,815 నూతన బస్సులను కొనుగోలు చేసిందని తెలిపారు. అలాగే ఏటూరు నాగారం, పెద్దపల్లి ప్రాంతాల్లో రెండు కొత్త డిపోలను మంజూరు చేసినట్లు వెల్లడించారు.తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిని ప్రాథమిక వైద్య సేవల స్థాయి నుంచి సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే ఆసుపత్రిగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్, మెడికల్ ఇన్వాలిడేషన్ కింద మొత్తం 1,137 కారుణ్య నియామకాలు చేపట్టినట్లు చెప్పారు. వీరిలో 888 మంది కండక్టర్లు, 10 మంది డ్రైవర్లు, 43 మంది శ్రామిక్‌లు, 196 మంది కానిస్టేబుళ్లు ఉన్నారని వివరించారు.ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల సీఎస్ఎస్ బకాయిలు రూ.1,096.90 కోట్ల నుంచి రూ.862 కోట్లకు తగ్గాయని, పీఎఫ్ బకాయిలు రూ.2,018.15 కోట్ల నుంచి రూ.1,714.39 కోట్లకు తగ్గాయని తెలిపారు. అలాగే ఎస్ఆర్బీఎస్, ఎస్బీటీ బకాయిలను కూడా రూ.493.02 కోట్ల మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వీసు నుంచి తొలగించబడిన 490 మంది ఉద్యోగుల్లో ఇప్పటికే 244 మందిని విధుల్లోకి తీసుకున్నామని, మిగిలిన కేసులను త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. మహాలక్ష్మీ పథకం మహిళల ఆర్థిక సాధికారతపై చూపుతున్న ప్రభావాన్ని అధ్యయనం చేసి ఫీడ్‌బ్యాక్ నమోదు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలను 553 బస్సులకు యజమానులుగా చేసి ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన అందిస్తున్న నేపథ్యంలో వారి అభిప్రాయాలను కూడా సేకరించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,050 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, అవి ఏ రూట్లలో నడుస్తున్నాయి, లాభదాయక రూట్లు ఏవి, నష్టాలు వస్తున్న మార్గాలు ఏవి అనే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు, 38,128 మంది ఉద్యోగులు ఉండగా, ప్రతిరోజూ 35 లక్షల కిలోమీటర్ల మేర ప్రయాణించి సుమారు 61 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులు వేగవంతం చేయాలని, ములుగు బస్ స్టేషన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్‌లకు శంకుస్థాపన నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మునుగోడు, చండూరు, మర్రిగూడ బస్ స్టేషన్‌ల పునరుద్ధరణ పనులు, నాంపల్లి బస్ స్టేషన్ స్థల పరిశీలనపై సమీక్ష నిర్వహించారు. మధిర బస్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలని, మహబూబ్‌నగర్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా బస్ స్టేషన్‌కు శంకుస్థాపన జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్‌లకు త్వరలో శంకుస్థాపనలు నిర్వహించాలని సూచించారు. గోదావరిఖని బస్ స్టేషన్‌ను వాణిజ్యపరంగా మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు. మంచిర్యాల ,చెన్నూరు ,మెదక్ , బెల్లంపల్లి , పరకాల , ములకనూరు ,ధర్మపురి ,మక్తల్ బస్ స్టేషన్ లను అధికారులు ప్రత్యేకంగా విజిట్ చేసి అవసరమైన చోట బస్ స్టేషన్ ల నిర్మాణం, రెనోవేషన్ పై నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్పీఎస్-2021కు సంబంధించిన 11 శాతం ఫిట్‌మెంట్‌ను జూలై 1 నుంచి అమలు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల అధికారితో చర్చించి సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు.ఆత్మహత్య చేసుకున్న ఉద్యోగి శంకర్ కుటుంబానికి ఉద్యోగుల నుంచి సేకరించిన నిధులతో త్వరలో రూ.1 కోటి చెక్కు అందజేయడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఉద్యోగుల ప్రమాద బీమా పథకం కింద ఇప్పటివరకు 11 కేసులను పరిష్కరించి ఒక్కో కుటుంబానికి రూ.1 కోటి చొప్పున చెక్కులు అందించినట్లు తెలిపారు. కాలుష్య నియంత్రణ, ఈవీ విధానం, ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణపై దక్షిణ భారత రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్లు, ఆర్టీసీ ఎండీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్ స్టేషన్‌ల అభివృద్ధికి అవసరమైన భూ బదలాయింపు ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి,ఈడి సిహెచ్.వెంకన్న, కుష్రోశా ఖాన్, రాజశేఖర్, ఏ.శ్రీధర్, ఫైనాన్షియల్ అడ్వైజర్ విజయపుష్ప, సిపిఎం ఉషాదేవి, సిటీఎం శ్రీదేవి , ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 21న యోగా శిబిరం

-ట్యాంక్‌బండ్ వీరబ్రహ్మేంద్ర స్వామి
-విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం

( జూన్ - 18- హంస కలంవార్త )



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ట్యాంక్ బండ్ వద్ద గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహం వద్ద ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించనున్నట్టు రాష్ట్ర విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షుడు అడ్లూరి రవీంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి సంబంధించిన గోడ పత్రికను గురువారం నాడు మెట్రో ఈవినింగ్స్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ దేవరకొండ కాళిదాస్ ఆవిష్కరించారు. అంబర్ పేటలోని మెట్రో కార్యాలయంలో అడ్లూరి రవీంద్రాచారి, బిల్డర్ ఎం.జీవన్ కుమార్, దూరదర్శన్ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.రఘువీర్, బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఇంజనీర్ ఎ.కళాధర్‌లు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్ వద్ద జరిగే కార్యక్రమానికి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్టు నిర్వాహకులు వెల్లడించారు. విశ్వకర్మ బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని



( జూన్ - 18- హంస కలంవార్త )

ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ చాలీస్ మకాన్ రోడ్డులో డ్రైనేజ్ సమస్య ఏర్పడి కొన్ని మ్యాన్ హోల్స్ నుండి డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంకటేష్ గౌడ్ సదరు కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడి డ్రైనేజ్ నీరు రోడ్డు మీద పొంగుతున్న సమస్యను వెంటనే డ్రైనేజ్ లైన్స్ శుభ్రం చేసి తాత్కాలికంగా పరిష్కరించాలని కోరడం జరిగింది. చాలీస్ మకాన్ డ్రైనేజ్ శాశ్వత పరిష్కారంగా ఇంతకుముందే నూతన డ్రైనేజ్ లైన్ నిర్మాణం కొరకు ఆర్జీ పెట్టడం జరిగిందని, విషయాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి నూతన డ్రైనేజ్ లైన్ ను మంజూరు చేయించి, త్వరలో పనులు ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన.భాస్కర్, యాదగిరి, ఖలీమ్, మహేష్, యాస్మిన్, శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

-కమీషనర్, ఆర్ఆర్, ఇరిగేషన్ భూసేకరణ శివకుమార్..
-జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో కలిసి
-అధికారులతో సమీక్షించిన కమిషనర్..

( జూన్ - 18- హంస కలంవార్త )



జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్ఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమీషనర్ కె. శివకుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై ప్రాజెక్టుల వారిగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీక్ష సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మున్నేరు--పాలేరు లింక్ కాలువతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కోర్టు కేసులు మరియు సర్వే పనుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అవార్డుల జారీ, చెల్లింపుల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్ తెలిపారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్రమం తప్పకుండా పురోగతిని సమీక్షించాలని కమిషనర్ అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలో పురోగతిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 11 గ్రామాల్లో 193.15 ఎకరాల భూసేకరణ అవార్డ్ దశలో ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి 14వ ప్యాకేజి క్రింద 650.22 ఎకరాల భూ సేకరణ లో 623.02 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసినట్లు కలెక్టర్ అన్నారు. 15వ ప్యాకేజీకి సంబంధించి 198.13 ఎకరాల భూసేకరణ కు గాను అవార్డ్ పాస్ చేసి, భూనిర్వాసితులకు పరిహారం చెల్లించామన్నారు. ప్యాకేజి16 కు సంబంధించి 820.12 ఎకరాలకు గాను అవార్డ్ పాస్ చేసినట్లు, 796.13 ఎకరాలకు పరిహారం చెల్లింపులు పూర్తి చేసి స్వాధీనం చేసుకున్నట్లు, మిగతా భూమికి పరిహారం ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్యాకేజి 6, 2, 1 లకు సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇరిగేషన్ సిఈ లు ఎం. వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి

-బీ.ఎల్.ఓ.లు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

( జూన్ - 18- హంస కలంవార్త )



ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ బీ.ఎల్.ఓ.లకు శిక్షణ కార్యక్రమం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించిన బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఓటరు జాబితాల నాణ్యతను మెరుగుపరచడంలో బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

-ప్రజల్లో మొక్కల సంరక్షణపై అవగాహన పెంచాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

( జూన్ - 18- హంస కలంవార్త )



గురువారం జిల్లా పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, వెల్దండ గ్రామాలలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సమీక్షించి, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో చర్చించారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించిన కలెక్టర్ అక్కడ మొక్కల పెంపకం, సంరక్షణ, నిర్వహణ విధానాలను పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కల నాణ్యత, నీటి వసతి, సంరక్షణ చర్యలు, వాటి పంపిణీ విధానాలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....... గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంలో నర్సరీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల అందాన్ని పెంచడంలో మొక్కల పెంపకం ముఖ్యమని చెప్పారు. అందువల్ల నాణ్యమైన మొక్కల ఉత్పత్తి, వాటి సంరక్షణ, సరైన సమయంలో పంపిణీ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నర్సరీలో ప్రస్తుతం సుమారు 3,500 మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, త్వరలో నిర్వహించనున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. గ్రామాల్లో విస్తృత స్థాయిలో మొక్కల నాటకం చేపట్టి, ప్రతి గ్రామాన్ని పచ్చదనంతో కళకళలాడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలు నాటిన మొక్కలు జీవించేలా వాటి సంరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ సూచనల మేరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు, పచ్చదనం కార్యక్రమాలు మరింత వేగవంతంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ కృష్ణ,వెల్దండ తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈవో చంద్రుడు నాయక్, వెల్దండ సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్, పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రయితులకు ఆధార్ నమోదు

-గుర్తింపు, గౌరవప్రద జీవనానికి కొత్త ఆశలు

( జూన్ - 18- హంస కలంవార్త )



నిరాశ్రయులు, అనాథలు మరియు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తున్న అన్నం సేవా ఫౌండేషన్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం ఆశ్రయితుల జీవితాల్లో కొత్త ఆశలను నింపింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, అలాగే కొందరికి కుటుంబాలతో పునరేకీకరణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ (TSLSA) సభ్య కార్యదర్శి శ్రీ పంచాక్షరి ఆదేశాలు, జిల్లా న్యాయ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు (ఇన్‌చార్జ్), జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జి.వి. మహేష్ నాథ్ మార్గదర్శకత్వంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస అన్నం సేవా ఫౌండేషన్‌ను సందర్శించి ఆశ్రయి తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీ లించారు. ఆశ్రయితులలో చాలామందికి గుర్తింపు పత్రాలు లేకపోవడం వల్ల సంక్షేమ సేవలు, ఇతర ప్రయోజనాలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా న్యాయ సేవా సంస్థ, జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఆశ్రమంలోనే ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టరేట్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక శిబిరం నిర్వహణకు సహకరించారు. శిబిరంలో ఆశ్రయితుల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసి ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టారు. ఇప్పటికే గతంలో ఆధార్ పొందిన వారి వివరాలు గుర్తించబడితే వాటిని తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోనున్నారు. అటువంటి వివరాలు లభించిన పక్షంలో వారి అసలు గుర్తింపును నిర్ధారించి కుటుంబ సభ్యులను గుర్తించే అవకాశం ఉంటుంది. కుటుంబ వివరాలు లభించిన వారికి పునరేకీకరణ దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వివరాలు లభించని వారికి కొత్త ఆధార్ కార్డులు జారీ చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస మాట్లాడుతూ, "గుర్తింపు పత్రం అనేది కేవలం ఒక కార్డు మాత్రమే కాదు. సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తులకు అది గౌరవప్రదమైన జీవనం, సంక్షేమ సేవలు మరియు న్యాయ పరిరక్షణకు ద్వారంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఆధార్ నమోదు పూర్తయిన అనంతరం జాతీయ న్యాయ సేవా సంస్థ (NALSA) అమలు చేస్తున్న నిరాశ్రయులు, మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తులు, సామాజికంగా విస్మరించబడిన వర్గాలు మరియు పేదరికంలో జీవిస్తున్న వారికి సంబంధించిన వివిధ న్యాయ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశ్రయితులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో గౌరవప్రదంగా జీవించే హక్కు కూడా అంతర్భాగమేనని, సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు గుర్తింపు, న్యాయ సహాయం మరియు సంక్షేమ అవకాశాలు చేరేలా చూడటం న్యాయ సేవా సంస్థల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఏళ్ల తరబడి గుర్తింపు పత్రాలు లేకుండా, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియని పరిస్థితుల్లో జీవిస్తున్న పలువురు ఆశ్రయితులకు ఈ ఆధార్ నమోదు శిబిరం కొత్త ఆశాకిరణంగా మారింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, కుటుంబాలతో తిరిగి కలిసే అవకాశాలకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేయనుంది.

# గుడిసెలు లేని గ్రామాలే సర్కారు లక్ష్యం

-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

( జూన్ - 18- హంస కలంవార్త )

పూరి గుడిసెలు లేని గ్రామాలుగా పంచాయతీలను తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధాదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో పూరి గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న నివాసాలు లేకుండా పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్ల మంజూరు జరుగుతోందని, లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షకు తావు లేదని, అందరినీ అక్కున చేర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం లేదని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేమని తప్పుకుంటే వాటిని అర్హులైన మిగితా వారికి మంజూరు చేస్తామన్నారు. ఈ మూడు మండలాల్లో మొదటి విడుతలో మంజూరై ఇళ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులను తొలగిస్తూ మిగితా అర్హులకు ఇప్పుడు ఇస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా వెల్లడవుతుందని ఆయన చెప్పారు. ఇళ్లు రాలేదని ఎవరూ చింతించవద్దని, అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్ ఎంపీడీవోలు మల్హోత్రా, శ్రీనివాస్



రెడ్డి, వీవీ వరలక్ష్మి, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, బొడ్డు సునిల్,మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, పొన్నాల సంపత్, కె.ఎల్లారెడ్డితోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


## ఆధ్యాత్మిక, మహిమాన్విత, అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం

-ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం...శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వార్షికోత్సవ వేడుకలు, పూజలు.

-వేడుకలకు హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.

( జూన్ - 18- హంస కలంవార్త )





కరీంనగర్ జిల్లాలో అత్యంత ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతు, కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవం, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కొలువుదీరి భక్తుల పాలిట కొంగుబంగారంగా మారిన దివ్య పుణ్యక్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయ" షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైంది. నేడు జరగనున్న వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అత్యంత వైభవంగా వేడుకలను, ప్రత్యేక పూజా కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. వార్షికోత్సవ వేడుకలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవం రోజైన నేడు ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక విశేష పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 4:30 నిమిషాలకు జగద్గురువుల కరకమలములచే శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంతనాగేంద్ర స్వామి వారికి అత్యంత వైభవంగా అభిషేక పూజలు ,ఉదయం 8:00 గంటలకు స్వస్తి పుణ్యాహవాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండల పూజలతో పాటు లోకకల్యాణార్థం లక్ష్మీగణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం (ఆశీర్వచనం), తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది

-త్రిశక్తుల స్వరూపం - మహిమాన్విత దివ్య క్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయం

ఒకే దేవాలయ ప్రాంగణంలో అత్యంత శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లు త్రిశక్తి రూపంలో భక్తులకు దర్శనమిచ్చే అరుదైన పుణ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం.శ్రీ మహాదుర్గ భక్తులకు రక్షణను, ధైర్యాన్ని ప్రసాదించే శక్తి స్వరూపిణి. శ్రీ మహాలక్ష్మి అష్టైశ్వర్యాలను, కుటుంబ సౌఖ్యాన్ని, వ్యాపార వృద్ధిని ఇచ్చే లక్ష్మీదేవి శ్రీ మహాసరస్వతి: చదువుల తల్లి, జ్ఞానాన్ని ప్రసాదించే విద్యా స్వరూపిణి. ల ఆధ్యాత్మిక నిలయం శక్తివంతమైన పూజా విధానాలతో అలరారే ఈ ఆలయం భక్తులకు నేడు సమస్త భక్తుల పాలిట కొంగు బంగారంగా మారింది. 15 ఏళ్ల భక్తుల అచంచల విశ్వాసంతో ఈ ఆలయం కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణలోనే ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదిగింది. ఇక్కడి అమ్మవారిని దర్శించుకుని మనసారా మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని, ముఖ్యంగా వ్యాపార వృద్ధి, చదువు, కుటుంబ సౌఖ్యం కలుగుతాయని భక్తుల బలమైన నమ్మకం. అమ్మవారి ఆశీస్సులతో భక్తుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా దేవాలయంలో కన్నుల పండుగగా అనేక ప్రధాన ఉత్సవాలు, పండుగ వేళల్లో ఉగాది, శ్రీ సీతారాముల కళ్యాణం, వసంత పంచమి, మహాశివరాత్రి, సంకటహర చతుర్థి, శ్రావణ మాస ప్రత్యేక పూజలు, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, వినాయక నవరాత్రులు, దీపావళి , తులసి కళ్యాణం, అయ్యప్ప స్వామి పడిపూజ , మార్గశిర మాసం- ధనుర్మాసం, రుద్ర సహిత చండీ హోమం, నాగుల పంచమి, చవితి లాంటి పర్వదినాల్లోఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ప్రధానంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ఇక్కడ అత్యంత వైభవంగా జరుగుతాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకో అవతారంలో అలంకరిస్తారు. ఈ సమయంలో ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ సంబరాలు, అన్నదానాలు భారీ ఎత్తున దాండియా నృత్యాలు ఘనంగా ప్రతిఏటా నిర్వహిస్తారు. అలాగే విజయదశమి సమయంలో ఇక్కడ భవానీ మాల ధరించిన దీక్షాపరుల కోలాహలం ఎక్కువగా ఉంటుంది. విజయవాడ తర్వాత అదే స్థాయిలో భవాని మాల ధారులకు శ్రీ మహాశక్తి దేవాలయం ఆధ్యాత్మిక కేంద్ర బిందువుగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు. ప్రతి ఏటా వేలాదిమంది దీక్షపరులు ఇక్కడ భవాని మాల ధారణ చేస్తున్నారు. ప్రముఖ రాజకీయ, సామాజిక నాయకులు సైతం ఇక్కడ దీక్షలు చేపట్టడం విశేషం.శ్రీ మహాశక్తి దేవాలయంలో నిర్వహించే విశిష్ట పూజలు, భక్తి ప్రపత్తులకు నిలయమైందివిశేష పూజలకు, పర్వదినాల ఆధ్యాత్మికతకు, భక్తికి చిరునామాగా నిలుస్తున్న శ్రీ మహాశక్తి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతోంది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రతిరోజూ అశేష సంఖ్యలో తరలివచ్చే ఈ క్షేత్రంలో, విశేష పర్వదినాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.దేవాలయంలో నిర్వహించే వేడుకలు పర్వదినాల్లో కోరికలను తీర్చే శ్రీ మహాశక్తిని దర్శించుకుని, విశేష పూజలలో పాల్గొని అమ్మవారి పరిపూర్ణ అనుగ్రహాన్ని భక్తులు పొందుతుంటారు నేడు జరిగే ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో, పూజా కార్యక్రమాలలో కూడా హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, త్రిశక్తి స్వరూపులైన శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## వలస ఆదివాసీ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

-దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న డిఎస్పి అరుణ్ కుమార్..

( జూన్ - 18- హంస కలంవార్త )

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలంలో తమ ఇండ్ల



చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు. గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించి ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని, వినియోగి స్తున్నట్లుగాని తెలిస్తే సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయవలసిందిగా కోరారు. ఓటీపీలు ఎవరికి షేర్ చేయవద్దని, అనవసర లింకులు క్లిక్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించాలని, రోడ్డు భద్రత పై అవగాహన ఉండాలని సూచనలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు గృహ అవసర వస్తువులను, పిల్లలకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, ఎస్సై జగన్మోహన్ చారి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దొర గారి మెప్పు కోసమే కొప్పుల, ఆర్ ఎస్ పీ ఆరాటం.

-దోచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు

-కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి వాట ఎంతో చెప్పాలి

-రాష్ట్రసంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

( జూన్ - 18- హంస కలంవార్త )



హరీష్ రావు దొర గారి మెప్పు పొందడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో దొరలు అవమానించినప్పుడు కొప్పుల ఈశ్వర్ కు సాటి దళితుడిగా అండగా నిలిచానని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు అని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో జీవన్ రెడ్డికి వచ్చిన వడ్ల కమీషన్ ఎంతో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఏడాది క్రితం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా తాను బాధ్యతలు తీసుకున్నానని మంత్రి అడ్లూరి అన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పని చేశారని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాల కార్యదర్శిగా పని చేశారని ఏడాది కాలంగా ఎందుకు ఆయా శాఖలపై మాట్లాడలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సంక్షేమ శాఖలో రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని హరీష్ రావు ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని మంత్రి అడ్లూరి అన్నారు. సంక్షేమ శాఖకు సంబంధించి విద్యార్థులకు కావాల్సిన వస్తువుల కొనుగోలుకు రూ. 683 కోట్లతో టెండర్లు పిలిచామని, రూ. 500 కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ల ఖారారు చేశామని మంత్రి అడ్లూరి తెలిపారు. మొత్తం రూ. 1183 కోట్లకు టెండర్లు పిలిస్తే మాజీ మంత్రి హరీష్ రావు రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పానని మంత్రి అడ్లూరి అన్నారు. తాను జవాబు చెప్పితే దొరగారి మెప్పు కోసం కొప్పుల ఈశ్వర్ ఖాబ్దార్ అని మాట్లాడుతున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ కు అవమానం జరిగితే తాను సాటి దళితుడిగా ఆరోజు ప్రతిపక్షంలో ఉండి అండగా నిలిచానని మంత్రి అడ్లూరి అన్నారు. 2018 ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ఏలా గెలిచాడో తెలంగాణ ప్రజలందరికి తెలుసని అన్నారు. కొప్పుల మంత్రిగా ఉన్న సమయంలో ఈవీఎంలు భద్రపరిచిన స్టాంగ్ రూం తాళం పోతే ఎక్కడ పోయిందని అడిగితే మంత్రి ఉన్న కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొప్పులపై తాను 2009లో పోటీ చేస్తే కేవలం1165ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2014లో 16వేల మోజార్టీతో ఓడిపోయానని, తెలంగాణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పోటీ చేసిన సమయంలో రాష్ట్రంలో ఎవ్వరికి డిపాజిట్ రాలేదని తనకు మాత్రమే డిపాజిట్ వచ్చిందని మంత్రి అడ్లూరి గుర్తు చేశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మపురికి డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్, ఆర్టీసీ బస్సు డిపో ఏమీ తీసుకురాకపోవడంతోనే 2023 ఎన్నికల్లో ఈశ్వర్ కు ప్రజలు బుద్ధి చెప్పారని మంత్రి అడ్లూరి అన్నారు. 2024 పార్లమెంట్ఎన్నికల్లో సైతం ధర్మపురి నియోజకవర్గ ఓటర్లు కొప్పులకు ఓట్లే వేయలేదని మంత్రి అడ్లూరి తెలిపారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గతంలో సంక్షేమ శాఖ మంత్రిగాఉన్న కొప్పుల, గురుకుల కార్యదర్శిగా ఉన్న ప్రవీణ్ కుమార్ కలిసి దోచుకున్నారు కనుక ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.జీవన్ రెడ్డి వాటాఎంతో చెప్పాలి..కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వడ్ల కొనుగోలులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారని, జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సీజన్లలో వడ్లు కొనుగోలు చేసిందని, మరి అప్పుడు జీవన్ రెడ్డి కి ఎంత కమీషన్ వచ్చిందో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

## ఎరువులు, విత్తనాల దుకాణాలపై పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు

-నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అధికారులు

( జూన్ - 18- హంస కలంవార్త )



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సత్తుపల్లి పట్టణంలో గురువారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏవో సుజాత ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను, నవతా ట్రాన్స్పోర్ట్ ను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# స్పోర్ట్స్

## కోహ్లీ మరో నాలుగేళ్లు ఆర్సీబీతోనే

**– సీఈవో రాజేశ్ మీనన్..!**



వరల్డ్ కప్ హీరోగా.. రికార్డుల రారాజుగా ప్రశంసలందకున్న విరాట్ కోహ్లీ ఐపీఎల్లోనూ ఛాంపియన్‌గా మురిసిపోతున్నాడు. వరసగా రెండు సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ట్రోఫీ కలను సాకారం చేసిన విరాట్ మరిన్ని టైటిళ్లు గెలవాలనే పట్టుదలతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో కోహ్లీ మరో నాలుగేళ్లు ఆర్సీబీతో కొనసాగుతాడని సీఈవో రాజేశ్ మీన అంటున్నాడు. ఐపీఎల్ అరంగేట్రం నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకే ఆడుతున్న విరాట్ కోహ్లీ.. రెండుసార్లు ఛాంపియన్ అనిపించుకున్నాడు. నాయకుడిగా ట్రోఫీ ముద్దాడకున్నా.. వరసగా రెండు సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ట్రోఫీ కలను సాకారం చేసిన విరాట్ మరిన్ని టైటిళ్లు గెలవాలనే పట్టుదలతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో కోహ్లీ మరో నాలుగేళ్లు ఆర్సీబీతో కొనసాగుతాడని సీఈవో రాజేశ్ మీనన్ అంటున్నాడు. 18, 19వ సీజన్లలో బెంగళూరు విజయాల్లో విరాట్ కీలకమయ్యాడు. అందుకే.. 'ఆర్సీబీ అంటే కోహ్లీ.. కోహ్లీ అంటే ఆర్సీబీ' అనే పేరు ముద్ర పడింది. టీ20లకు వీడ్కోలు పలికినప్పటి నుంచి మరింత రెచ్చిపోతున్న విరాట్ మరో నాలుగేళ్లు ఆర్సీబీతోనే కొనసాగుతాడని సీఈవో రాజేశ్ మీనన్ పేర్కొన్నాడు. 'ఆర్సీబీ, విరాట్ కోహ్లీ ఒకే నాణేనికి రెండువైపులు. ఆర్సీబీ విజయవంతమవ్వడంతో కోహ్లీ చాలా కీలకం. క్రికెట్‌కు వీడ్కోలు పలికినా సరే అతడిని మేము ఆర్సీబీ స్క్వాడ్‌లో ఒకడిగానే చూస్తాం. ఈ విషయాన్ని మేము ధ్రువీకరిస్తాం. వచ్చే మూడు నాలుగేళ్లు విరాట్ ఆర్సీబీకి ఆడుతాడని నాకు నమ్మకముంది' అని సీఈవో రాజేశ్ మీనన్ పేర్కొన్నాడు. 2008 ఆరంభ సీజన్ నుంచి ఆర్సీబీ జెర్సీతోనే కనిపిస్తున్న విరాట్.. తనలో పరుగుల దాహం తగ్గలేదని చాటుకున్నాడు. సీజన్ సీజన్‌కు కుర్రాళ్లతో పోటీగా రన్స్ కొదుతున్న మాజీ కెప్టెన్ ఆర్సీబీ అభిమానుల కలల్ని నిలబెట్టాడు.

## ఐపీఎల్ ప్రేమికులకు బీసీసీఐ తీపికబురు




ఐపీఎల్ ప్రేమికులకు బీసీసీఐ తీపికబురు చెప్పింది. 2026 ఐపీఎల్ సీజన్ కూడా మార్చి 28 నుంచి మే 31 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. తాజాగా 2027 సీజన్ ఐపీఎల్ షెడ్యూల్‌ను మార్చి 10 నాటికే ప్రారంభించి, మే 15 కల్లా ముగించాలని బోర్డు ప్రణాళికలు రచిస్తోంది. ఈ విషయమై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ.. మే 15 తర్వాత టోర్నీ ముగింపు దశకు వచ్చేసరికి అటు ఎండలు మండిపోవడం, ఇటు కొన్ని ప్రాంతాల్లో ముందస్తు రుతుపవనాల వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉండటంపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో సుదీర్ఘ చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఎండ తీవ్రతను తట్టుకోవడం అందరు ఆటగాళ్లకు సాధ్యం కాదని, అభిమానుల నుంచి సైతం దీనిపై ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. అందుకే టోర్నమెంట్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో ముగించడమే తమ ప్రథమ లక్ష్యమని, దీనికోసం తగిన విండోలను పరిశీలించాల్సిందిగా గేమ్స్ డెవలప్‌మెంట్ జనరల్ మేనేజర్, మాజీ భారత పేసర్ అబే కురువిల్లాను ఆదేశించినట్లు చెప్పారు. ముఖ్యంగా 2027లో జరగబోయేది ఐపీఎల్ 20వ సీజన్ కావడంతో ఈ మైలురాయి ఈవెంట్‌ను ఎలాంటి వాతావరణ అడ్డంకులు లేకుండా గ్రాండ్‌గా నిర్వహించాలని బోర్డు పట్టుదలగా ఉంది.

## ఐపీఎల్‌కు ఎండావాన సెగ

**– 2027 ఎడిషన్‌పై బీసీసీఐ కీలక నిర్ణయం..!**




వేసవిలో క్రీడా వినోదం పంచే ఇండియన్ ప్రీమియర్ లీగ్ విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. ప్రతి సీజన్‌ను మార్చి నెలాఖరులో ప్రారంభించే బీసీసీఐ.. 2027 ఎడిషన్ విషయంలో ముందు చూపుతో వ్యవహరించాలనుకుంటోంది. సీజన్ మధ్యలో మండు టెండలు, అకాల వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ఐపీఎల్ 2027ను కాస్త ముందుగానే జరపాలని భావిస్తోంది. ఈ విషయమై ఐపీఎల్ వచ్చే సీజన్ షెడ్యూల్‌పై గురువారం బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా హింట్ ఇచ్చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2027ను ముందుగానే మొదలెట్టాని బీసీసీఐ భావిస్తోంది. సెక్రటరీ దేవజిత్ సైకియా ఇదే అంశంపై మాట్లాడుతూ.. 'ఈ ఏడాది ఐపీఎల్ మార్చి 29(28) వ తేదీన ప్రారంభమైంది. అయితే.. మే రెండో వారం టోర్నీ సమయంలో వర్షాలు పడుతున్నాయి. ముందుస్తు వానల కారణంగా టోర్నీకి అంతరాయం కలుగుతోంది.దఅలానే ఎండ తీవ్రతకు ఆటగాళ్లు, అభిమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ, ఐపీఎల్ కార్యనిర్వాహణ మండలి కీలక ఆలోచన చేస్తోంది. ఐపీఎల్ 2027ను మార్చి నెలాఖరున కాకుండా ముందుగానే జరపాలని భావిస్తున్నాం. వేసవిలో క్రీడా వినోదం పంచే ఇండియన్ ప్రీమియర్ లీగ్ విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. మార్చి 10 నుంచి మార్చి 15 మధ్య సీజన్‌ను ఆరంభించే అవకాశముంది' మే రెండో వారం టోర్నీ సమయంలో వర్షాలు పడుతున్నాయి. ముందుస్తు వానల కారణంగా టోర్నీకి అంతరాయం కలుగుతోంది.దఅలానే ఎండ తీవ్రతకు ఆటగాళ్లు, అని దేవజిత్ సైకియా వెల్లడించాడు. అంతేకాదు షెడ్యూల్ ముందుకు జరిపాలని అభిమానుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. దాంతో, మే 15 కల్లా టోర్నీని ముగించాలని భావిస్తున్నట్టు బీసీసీఐ కార్యదర్శి పేర్కొన్నాడు. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఐపీఎల్ 19వ సీజన్ కాస్త ఆలస్యమైన విషయం తెలిసిందే.


# బిజినెస్

## ఐదో సెషన్‌లోనూ లాభపడ్డ స్టాక్ మార్కెట్లు



భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. వరుసగా ఐదో సెషన్‌లోనూ స్టాక్ మార్కెట్లు లాభాలు పొందడం విశేషం. గురువారం బీఎస్ఈ సెన్సెక్స్ 254.36 పాయింట్లు (0.33 శాతం) లాభపడి 77,409.98 పాయింట్ల వద్ద ముగిసింది. ఒక దశలో 77.492.33 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 82.30 పాయింట్లు (0.34 శాతం) లాభపడి 24,168 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.33 శాతం, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.43 శాతం లాభపడ్డాయి. గత ఐదు సెషన్లలో స్టాక్ మార్కెట్లు లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 254 పాయింట్లు లాభం భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. వరుసగా ఐదో సెషన్‌లోనూ స్టాక్ మార్కెట్లు లాభాలు పొందడం విశేషం. గురువారం బీఎస్ఈ సెన్సెక్స్ 254.36 పాయింట్లు (0.33 శాతం) లాభపడి 77,409.98 పాయింట్ల వద్ద ముగిసింది. ఐదు సెషన్లలో బీఎస్ఈ సెన్సెక్స్ 4.8 శాతం, నిఫ్టీ 4.3 శాతం లాభాలు పొందాయి. రూపాయి విలువ బలపడి 16 పైసలు పెరిగింది. డాలర్‌తో 94.32 వద్ద రూపాయి కొనసాగింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 2.1 శాతం తగ్గి 77.8 డాలర్ల వద్ద కొనసాగింది. డబ్ల్యూటీఐ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల దిగువకు చేరింది. గురువారం బ్యాంకింగ్, ఫైనాన్స్ సెక్టార్ షేర్లు లాభపడ్డాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఎస్బీఐ 1.64 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.419 శాతం, యాక్సిస్ బ్యాంక్ 0.67 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.39 శాతం లాభపడ్డాయి. అయితే, ఐటీ స్టాక్స్ ఒత్తిడిని ఎదుర్కొని నష్టాల బాటలో నడిచాయి. ఇన్ఫోసిస్ షేర్లు అత్యధికంగా 2.66 శాతం నష్టపోగా, టెక్ మహీంద్రా షేర్లు 1.07 శాతం, టీసీఎస్ షేర్లు 0.82 శాతం, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు 0.41 శాతం నష్టపోయాయి. సెన్సెక్స్ షేర్లలో అత్యధికంగా ఇండిగో సంస్థ ఈ రోజు భారీ లాభాలు పొందింది. ఇండిగో మాతృ సంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ 2.73 శాతం లాభపడగా, ట్రెంట్ సంస్థ షేర్లు 2.52 శాతం లాభపడ్డాయి. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరడం, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం, శుక్రవారం నుంచి హోర్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోనుండటం వంటివి మార్కెట్లు లాభాలబాటలో నడిచేందుకు కారణమయ్యాయి.

## త్వరలో జియో ఐపీవో!




నేడో, రేపో డ్రాఫ్ట్ పేపర్ల దాఖలు? రూ.38వేల కోట్ల నిధుల సమీకరణకు అవకాశం భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూకు రంగం సిద్ధమవుతున్నది. ఎప్పుడెప్పుడా? అని ఎదురుచూస్తున్న దేశీయ టెలికాం రంగ దిగ్గజం రిలయన్స్ జియో ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) అతి త్వరలోనే రాబోతున్నట్టు సమాచారం. ఏకంగా రూ.38,000 కోట్ల (4 బిలియన్ డాలర్లు) నిధుల సమీకరణతో ఈ మెగా ఐపీవో రాబోతుండగా.. నేడో, రేపో దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ పేపర్లను క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ వద్ద రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ కంపెనీ వర్గాలు దాఖలు చేస్తాయని తెలుస్తున్నది. కాగా, జియో మాతృ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వాటాదారుల 49వ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) శుక్రవారం జరగనున్నది. దీనికి ముందే జియో షేర్ల పబ్లిక్ ఇష్యూకు సంబంధించిన ప్రక్రియను సెబీ దగ్గరకు అధికారికంగా తీసుకెళ్లాలని ఆర్ఐఎల్ చైర్మన్ ముకేశ్ అంబానీ భావిస్తున్నట్టు చెప్తున్నారు. అందుకు అనుగుణంగా అడుగులు పడితే ఈ మెగా ఐపీవో ఇక ఎంతో దూరంలో లేదని చెప్పవచ్చు. ఇప్పటికైతే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద ఐపీవోగా హ్యుందాయ్ మోటర్ ఇండియా 3.3 బిలియన్ డాలర్ల పబ్లిక్ ఇష్యూనే ఉన్నది. జియో రాకతో ఈ రికార్డు చెరిగిపోనున్నది. కాగా, జియో సంస్థ విలువ 130–180 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా. మదుపర్లలో ఆసక్తి రిలయన్స్ జియో షేర్లను సొంతం చేసుకొనేందుకు అటు విదేశీ, ఇటు దేశీయ మదుపర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలో మూడో, దేశంలో అతిపెద్ద మొబైల్ నెట్‌వర్క్ సంస్థగా ఉన్న జియోలో పెట్టుబడులు లాభిస్తాయన్న భావన అంతటా వ్యక్తమవుతున్నది మరి. దేశ జనాభాకు తగ్గట్టుగా టెలికాం వ్యాపారం కూడా విస్తరిస్తుండటం.. జియోకు కలిసొచ్చే అంశమని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందుకే జియో ఐపీవోకు భారీ ఆదరణ రావచ్చున్న అంచనాలూ గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. ఇక అమెరికా–ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం సంకేతాలతో మార్కెట్లు కూడా తిరిగి లాభాల బాట పట్టాయి. ఈ ట్రెండ్ ఇలాగే ఉంటే జియోతోపాటు మరికొన్ని సంస్థలు కూడా ఐపీవోలతో సందడి చేయవచ్చన్న విశ్లేషణలున్నాయి. రిలయన్స్‌కు సవాళ్లు ఈ ఏడాది రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు స్టాక్ మార్కెట్లలో సవాళ్లు ఎదురవుతున్నాయి. గల్ఫ్ ఉద్రిక్తతల నడుమ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవుతున్నాయి. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా కంపెనీ షేర్ల విలువ 15.39 శాతం పడిపోయింది మరి. అయితే పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడే దిశగా అడుగులు పడుతున్న నేపథ్యంలో షేర్లు మళ్లీ లాభాల్లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో జియో రాక.. రిలయన్స్‌కు అదనపు జోష్‌ను ఇవ్వగలదన్న అంచనాలూ ఉన్నాయి.

## రూ.100 కోట్లతో ఇన్నోవేషన్ పార్క్



హైదరాబాద్‌లో తెస్తున్న బిట్స్ పిలానీ, యాక్సిస్ బ్యాంక్ యాక్సిస్ బ్యాంక్..బిట్స్ పిలానీతో జట్టుకట్టింది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఇన్నోవేషన్ పార్క్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. బ్యాంక్ అందించే రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధుల గ్రాంట్‌తో ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నది. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి, సరికొత్త ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి సమగ్ర నివేదికను ఏర్పాటు చేయడంతో దేశంలో డీప్‌టెక్, ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడానికి దోహదపడనున్నదని పేర్కొంది. అలాగే లైఫ్‌సెన్స్, బయోఫార్మా, ఆరోగ్య సంరక్షణ, వైద్య పరికరాలు వంటి రంగాలపై ప్రధానంగా దృష్టి సారించే ఈ ఇన్నోవేషన్ పార్క్.. సామన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన వైద్య పరిష్కారాలను అందించే లక్ష్యంతో పనిచేయనున్నది. 1.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబోతున్నట్టు ప్రకటించింది.

# సంక్రాంతి 2027 రేసులో చిరంజీవి



**– అనిల్ రావిపూడి సినిమాకు పోటీగా 'మెగా 158'**

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'మెగా 158' రెండవ షెడ్యూల్‌కు రంగం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని అల్యూమినియం ఫ్యాక్టరీలో చిత్రబృందం ప్రత్యేకంగా వేసిన భారీ సెట్‌లో ఈ కీలక షెడ్యూల్ మొదలుకానుంది. మెగాస్టార్ చిరంజీవి ఈరోజు నుంచే సెట్స్‌లోకి అడుగుపెట్టి షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే ఈ షెడ్యూల్‌లో మెగాస్టార్ ఇమేజ్‌కు తగ్గట్టుగా హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు కథకు కీలకమైన ఎమోషనల్ టాకీ పార్ట్‌ను కూడా తెరకెక్కించనున్నట్లు సమాచారం. దాదాపు నెల రోజుల పాటు నాన్‌స్టాప్‌గా జరిగే ఈ షెడ్యూల్ కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. మరోవైపు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ట్రేడ్ వర్గాల్లో, అభిమానుల్లో విపరీతమైన బజ్ నెలకొంది. సంక్రాంతి 2027 కానుకగా 'మెగా 158'ను ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ గట్టిగా డిసైడ్ అయ్యారు. మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'మెగా 158' రెండవ షెడ్యూల్‌కు రంగం సిద్ధమైంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్ ఎవరనేది ఇప్పటివరకు సస్పెన్స్‌గా ఉంచారు. అయితే ఈ సెకండ్ షెడ్యూల్ పూర్తయ్యేలోపే హీరోయిన్‌ను అధికారికంగా అనౌన్స్ చేసేందుకు కెవిఎన్ ప్రొడక్షన్స్ ప్లాన్ చేస్తోంది. దీంతో మెగా ఫ్యాన్స్‌కు ఉన్న పెద్ద సస్పెన్స్‌కు త్వరలోనే తెర పడనుంది. అయితే సంక్రాంతికి అనిల్ రావిపూడి, విక్టరీ వెంకటేశ్, కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం కూడా విడుదల కానుంది. మరి ఈ రెండు సినిమాలు క్లాష్ కాబోతున్నాయా అనేది చూడాల్సి ఉంది. ఇక రాక్‌స్టార్ థమన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తుండగా, మలయాళ బ్యూటీ కనిపించనుంది. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో, హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాబీ మార్క్ మాస్ ఎలిమెంట్స్, చిరంజీవి స్టైలిష్ యాక్షన్ అవతార్‌తో 'మెగా 158' బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించడం ఖాయమని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# 'భోగి' సెట్‌లో కంటతడి పెట్టించిన శర్వానంద్




చార్మింగ్ స్టార్ శర్వానంద్, మాస్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్‌లో రూపొందుతున్న పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా 'భోగి'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పోస్టర్లతో ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలోనే 'భోగి' సెట్స్ నుంచి ఓ ఎమోషనల్ అప్‌డేట్ బయటకు వచ్చి సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా జరిగిన షెడ్యూల్‌లో శర్వానంద్ పండించిన ఓ కీలక ఎమోషనల్ సీన్ చూసి తాను 'కట్' చెప్పడం కూడా మర్చిపోయానని దర్శకుడు సంపత్ నంది సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. గత పదేళ్లలో శర్వానంద్ ఇచ్చిన బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇదేనని, తన కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ ఎమోషనల్ సీన్స్‌లో ఇది ఒకటని సంపత్ నంది కొనియాడారు. కట్ చెప్పడం మర్చిపోయిన సంపత్ నంది! చార్మింగ్ స్టార్ శర్వానంద్, మాస్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్‌లో రూపొందుతున్న పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా 'భోగి'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఆ సీన్ పూర్తయిన వెంటనే సెట్‌లో ఉన్న 200 మందికి పైగా యూనిట్ సభ్యులు ఒక్కసారిగా చప్పట్లు కొడుతూ, కళ్లలో నీళ్లు తుడుచుకున్నారని ఆయన ఎమోషనల్‌గా తెలిపారు. దర్శకుడిగా తన కెరీర్‌లో ఇలాంటి అనుభూతి కలగడం ఇదే మొదటిసారని, సెట్‌లోని వాతావరణం పూర్తిగా ఎమోషనల్‌గా మారిపోయిందని చెప్పారు. ఇప్పుడు తాను చెప్పిన ఈ మాటలను ప్రేక్షకులు గుర్తుపెట్టుకోవాలని, థియేటర్లలో 'భోగి' చూస్తున్నప్పుడు ఆడియెన్స్ కూడా కచ్చితంగా ఇదే ఎమోషన్‌కు, ఇదే ఫీల్‌కు గురవుతారని సంపత్ నంది గట్టి ధీమా వ్యక్తం చేశారు. పూర్తి స్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న 'భోగి'లో శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శర్వానంద్‌ను ఇప్పటివరకు చూడని మాస్, రగ్డ్ లుక్‌లో ప్రెజెంట్ చేస్తున్న సంపత్ నంది, ఈ సినిమాతో బ్లాక్‌బస్టర్ కొట్టడం ఖాయమని చిత్రయూనిట్ నమ్మకంగా ఉంది.

# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'.?



విక్టరీ వెంకటేష్ అభిమానులకు వరుసగా అదిరిపోయే అప్‌డేట్స్ వస్తున్నాయి. విక్టరీ వెంకటేష్ అభిమానులకు వరుసగా అదిరిపోయే అప్‌డేట్స్ వస్తున్నాయి. అనిల్ రావిపూడి సినిమా గ్రాండ్‌గా ప్రారంభమైన జోష్‌లో ఉండగానే, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో వెంకీ మామ కలయికలో రాబోతున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47'పై క్రేజీ బజ్ స్టార్ట్ అయింది. చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్ సెట్ కావడంతో ఇండస్ట్రీలో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలవడంతో, ఈసారి హ్యాట్రిక్ హిట్ గ్యారెంటీ అని ఫ్యాన్స్ ధీమాగా తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన రిలీజ్ డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2, 2026న 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్.రాధాకృష్ణ అలియాస్ చినబాబు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో నారా రోహిత్, పూజిత పొన్నాడ కీలక పాత్రలు పోషిస్తుండగా, రావు రమేష్, బ్రహ్మాజీ, నరేష్ వంటి సీనియర్ నటులు సందడి చేయనున్నారు. ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో త్రివిక్రమ్ మార్క్ డైలాగ్స్, వెంకటేష్ టైమింగ్ హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. మరి అక్టోబర్ 2 డేట్‌పై అఫీషియల్ కన్ఫర్మేషన్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

# కథలో కొత్తదనానికే ప్రాధాన్యం



'ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచుల్లో చాలా మార్పులొచ్చాయి. కేవలం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్, లవ్‌స్టోరీస్‌తో వారిని థియేటర్లకు రప్పించలేం. కొత్త కంటెంట్‌కు చాలా ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ సినిమాను కూడా యూనిక్ పాయింట్‌తో తెరకెక్కించాం' అన్నారు కథానాయకుడు వడ్డే నవీన్. దాదాపు పదేళ్ల విరామం తర్వాత ఆయన ఇండస్ట్రీలోకి పునరాగమనం చేస్తూ స్వీయ నిర్మాణంలో నటించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్‌తేజ నార్ల దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రం ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం వడ్డే నవీన్ పాత్రికేయులతో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. నా మనసుకు నచ్చిన కథలు దొరకని కారణంగానే ఇన్నేళ్లు సినిమాలకు గ్యాప్ తీసుకున్నా. 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'లోని పాయింట్ చాలా కొత్తగా ఉంటుంది. వృత్తిలో నిజాయతీగా ఉండే కానిస్టేబుల్ త్రిమూర్తులు 55 సార్లు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. ఈ నేపథ్యంలో అతను వ్యవస్థతో చేసిన పోరాటం ఏమిటన్నదే ఈ సినిమాలో ఆసక్తికరమైన అంశం. 'ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచుల్లో చాలా మార్పులొచ్చాయి. కేవలం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్, లవ్‌స్టోరీస్‌తో వారిని థియేటర్లకు రప్పించలేం. కొత్త కంటెంట్‌కు చాలా ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ సినిమాను కూడా యూనిక్ పాయింట్‌తో తెరకెక్కించాం' అన్నారు కథానాయకుడు వడ్డే నవీన్. దాదాపు పదేళ్ల విరామం తర్వాత ఆయన ఇండస్ట్రీలోకి పునరాగమనం చేస్తూ స్వీయ నిర్మాణంలో నటించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. ఈ కథలోని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉత్కంఠను పంచుతాయి. ప్రతీ సన్నివేశం రియలిస్ట్‌గా ఉంటుంది. దాదాపు ఏడాది పాటు స్క్రిప్ట్ మీద వర్క్ చేశాం కాబట్టి పాత్రపరంగా ఎలాంటి సన్నద్ధత అవసరం కాలేదు. ఓ సాధారణ కానిస్టేబుల్‌గా ఎక్కడా నాటకీయత లేకుండా సహజంగా నటించాను. ఇటీవలే మా ఫ్యామిలీ మెంబర్స్‌లో ఓ వందమందికి ఈ సినిమా చూపిస్తే వాళ్లు సర్‌ప్రైజ్ అయ్యారు. ఈ నేపథ్యంలో అతను వ్యవస్థతో చేసిన పోరాటం ఏమిటన్నదే ఈ సినిమాలో ఆసక్తికరమైన అంశం. 'ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచుల్లో చాలా మార్పులొచ్చాయి. కేవలం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్, లవ్‌స్టోరీస్‌తో వారిని థియేటర్లకు రప్పించలేం. కొత్త కంటెంట్‌కు చాలా ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ సినిమాను కూడా యూనిక్ పాయింట్‌తో తెరకెక్కించాం' అన్నారు కథానాయకుడు వడ్డే నవీన్. దాదాపు పదేళ్ల విరామం తర్వాత ఆయన ఇండస్ట్రీలోకి పునరాగమనం చేస్తూ స్వీయ నిర్మాణంలో ఈ నేపథ్యంలో అతను వ్యవస్థతో చేసిన పోరాటం ఏమిటన్నదే ఈ సినిమాలో ఆసక్తికరమైన అంశం. 'ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచుల్లో చాలా మార్పులొచ్చాయి. కేవలం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్, కేవలం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్, లవ్‌స్టోరీస్‌తో వారిని థియేటర్లకు రప్పించలేం. కొత్త కంటెంట్‌కు చాలా ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ సినిమాను కూడా యూనిక్ పాయింట్‌తో తెరకెక్కించాం' అన్నారు లవ్‌స్టోరీస్‌తో వారిని థియేటర్లకు రప్పించలేం. కొత్త కంటెంట్‌కు చాలా ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ సినిమాను కూడా యూనిక్ పాయింట్‌తో తెరకెక్కించాం' అన్నారు ఇండస్ట్రీలోకి పునరాగమనం చేస్తూ స్వీయ నిర్మాణంలో కథానాయకుడు వడ్డే నవీన్. దాదాపు పదేళ్ల విరామం తర్వాత ఆయన ఇండస్ట్రీలోకి పునరాగమనం చేస్తూ స్వీయ నిర్మాణంలో కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉందని చెప్పారు.

# సీతే..లంకాదహనం చేస్తే?




అలియా భట్ ప్రధాన పాత్ర ధారిగా.. శర్వారి కీలక పాత్రలో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తోన్న భారీ యాక్షన్ మూవీ 'ఆల్ఫా'. జూలై 3న సినిమా రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం మేకర్స్ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇద్దరు అందమైన హీరోయిన్స్ డెడ్లీ రోల్స్‌లో కనిపించనున్నారు. సర దాగా, థ్రిల్లింగ్‌గా రూపొందిన ఈ భారీ పాప్ కార్న్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ట్రైలర్ ఆకట్టుకుం టోంది. ఆలియా భట్‌ను శక్తివం తురాలిగా తయారు చేసే మెంటర్‌గా బాబీ డియోల్ క్రూరమైన పాత్రలో కనిపిం చారు. హంతకురాలి పాత్రలో ఆలియా భట్ నటించింది. అయితే ఆమె కొన్ని పరిస్థితుల్లో తనకు శిక్షణ ఇచ్చిన మెంటర్‌కే శత్రువుగా మారి వ్యతిరేకంగా పోరాడుతుంది. కాంబోలో వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలవడంతో, ఈసారి హ్యాట్రిక్ హిట్ గ్యారెంటీ అని ఫ్యాన్స్ ధీమాగా తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన రిలీజ్ డేట్ సోషల్ మీడియాలో బాబీ డియోల్, ఆలియా భట్‌లకు ఆల్ఫా ప్రోగ్రా మ్‌తో ఉన్న సంబంధం ఏంటనేది తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందే. ఇందులో అనీల్ కపూర్ మరో పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. హై యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు సూపర్ ఫన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆల్ఫా మూవీ కమర్షియల్ ఎంటర్ టైనర్‌గా అలరించనుంది. అలాగే ఆలియాతో పాటు శర్వారి కూడా ధైర్యంతో పోరాడే తత్వమున్న వ్యక్తులుగా ట్రైలర్ ఆవిష్కరించింది. ఆలియా భట్‌కు అండగా నిలిచే పాత్రలో శర్వారి నటించినట్లు ట్రైలర్‌లో తెలుస్తోంది. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలవడంతో, ఈసారి హ్యాట్రిక్ హిట్ గ్యారెంటీ అని ఫ్యాన్స్ ధీమాగా తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన రిలీజ్ డేట్ సోషల్ మీడియాలో బాబీ డియోల్, ఆలియా భట్‌లకు ఆల్ఫా ప్రోగ్రా మ్‌తో ఉన్న సంబంధం ఏంటనేది తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందే. ఇందులో అనీల్ కపూర్ మరో పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. ఆల్ఫా ప్రోగ్రా మ్‌తో ఉన్న సంబంధం ఏంటనేది తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందే. హై యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు సూపర్ ఫన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆల్ఫా మూవీ కమర్షియల్ బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలవడంతో, ఈసారి హ్యాట్రిక్ హిట్ గ్యారెంటీ అని ఫ్యాన్స్ ధీమాగా తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన రిలీజ్ డేట్ సోషల్ మీడియాలో బాబీ డియోల్, ఆలియా భట్‌లకు ఆల్ఫా ప్రోగ్రా మ్‌తో ఉన్న సంబంధం ఏంటనేది తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందే. అని ఫ్యాన్స్ ధీమాగా తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన రిలీజ్ డేట్ సోషల్ ఇందులో అనీల్ కపూర్ మరో పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. హై యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు సూపర్ ఫన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆల్ఫా మూవీ కమర్షియల్ కూల్ విజువల్స్‌పాటు 'సీతే లంకా దహనం చేస్తే.. మరింత ఎలివేట్ చేసింది అని ట్రైలర్ చెప్పకనే చెప్పింది.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449